# పటాన్‌చెరులో సూపర్ స్పెషాలిటీ దవాఖాన



సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ శరత్‌తో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, ఎస్పీ రమణకుమార్, తదితరులు



పటాన్‌చెరులో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ దవాఖాన నమూనా చిత్రాన్ని ప్రదర్శిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

- **ఈ నెల 22న శంకుస్థాపన చేయనున్న సీఎం కేసీఆర్**
- **200 పడకల దవాఖానకు భూమి పూజ**
- **కొల్లూరు డబుల్ బెడ్రూం ఇండ్లను ప్రారంభిస్తారు**
- **సీఎం సభను విజయవంతం చేయాలి**
- **పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**
- **కలెక్టర్ శరత్ ఆధ్వర్యంలో కదలిన జిల్లా యంత్రాంగం**
- **ఎమ్మెల్యే సూచనలతో కార్యాచరణ**

పటాన్‌చెరు, జూన్ 19: పటాన్‌చెరులో సూపర్ స్పెషాలిటీ దవాఖాన మంజూరైందని, ఈ నెల 22న దవాఖాన నిర్మాణ పనులకు సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేయనున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. సోమవారం పటాన్‌చెరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ నెల 22న సీఎం కేసీఆర్ పటాన్‌చెరు పట్టణానికి వస్తున్నారన్నారు. రింగురోడ్డు మార్గం ద్వారా వచ్చి రామచంద్రాపురం మండలంలోని కొల్లూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభిస్తారన్నారు. అక్కడి నుంచి నేరుగా పటాన్‌చెరుకు వచ్చి ప్రభుత్వ పీసీబీ, పారిశ్రామికవేత్తల భాగస్వామ్యంతో నిర్మిస్తున్న 200 పడకల దవాఖానకు సీఎం భూమి పూజ చేస్తారన్నారు. దీంతో పాటు 150 అడుగుల ఎత్తున్న జాతీయ జెండాను సీఎం ఆవిష్కరిస్తారన్నారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌ను ప్రారంభిస్తారన్నారు. ఐనోల్ గ్రామంలో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ల శ్మశానవాటికలకు కేటాయించిన ఐదెకరాల స్థలాల పత్రాలను ఆయా మత పెద్దలకు అందజేస్తారన్నారు. నియోజకవర్గంలో కాలుష్యంతో నష్టపోయిన ప్రజలకు మెరుగైన ఆరోగ్యం ఇచ్చేందుకు తెలంగాణ సర్కారు ఈ దవాఖానను రూ.184 కోట్లతో నిర్మిస్తున్నదన్నారు. 75 శాతం నిధులు పీసీబీ, 25 శాతం నిధులు తెలంగాణ సర్కారు భరిస్తున్నదన్నారు. నిమ్స్, ఉస్మానియా, గాంధీ దవాఖానల స్థాయిలో ఇక్కడ వైద్య సేవలుంటాయని వివరించారు. దవాఖానకు నియోజకవర్గంలో ఏ మూల నుంచైనా 20 నిమిషాల్లో చేరుకోవచ్చన్నారు.

**సీఎం సభకు భారీ ఏర్పాట్లు**

సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేసిన తరువాత సభను ఏర్పాటు చేసేందుకు పటాన్‌చెరులో ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. 30 నుంచి 40 వేల మందితో సభను నిర్వహిస్తామన్నారు. దవాఖాన ఖాళీ స్థలంలోనే సభకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వర్షం పడినా ప్రజలు తడవకుండా షెడ్లు వేస్తున్నామన్నారు. సీఎం సభను అత్యంత ఘనంగా నిర్వహిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు తప్పనిసరిగా కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు. ప్రతి మండలం నుంచి బైక్ ర్యాలీ వస్తుందన్నారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ ఈర్ల దేవానంద్, మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్‌కుమార్, జడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గడీల కుమార్‌గౌడ్, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, మాజీ ఎంపీపీలు శ్రీశైలంయాదవ్, యాదగిరియాదవ్, అంతిరెడ్డి, మాణిక్‌రెడ్డి, దశరథ రెడ్డి, సర్పంచ్ కృష్ణయాదవ్, బురిగారి వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీలు గడ్డయాదయ్య, మెరాజ్‌ఖాన్, రామకృష్ణ ముదిరాజ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన**

సంగారెడ్డి జిల్లాలోని పటాన్‌చెరులో ఈ నెల 22న సీఎం కేసీఆర్ 200 పడకల సూపర్ స్పెషాలిటీ దవాఖానకు శంకుస్థాపన చేయనున్నారు. సీఎం పర్యటనను విజయవంతం చేసేందుకు జిల్లా యంత్రాంగం కదిలింది. కొల్లూర్‌లో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను ప్రారంభించనున్నారు. పటాన్‌చెరులోని దవాఖాన స్థలాన్ని కలెక్టర్ డాక్టర్ శరత్‌కుమార్, ఎస్పీ రమణకుమార్ పరిశీలించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సలహాలు, సూచనల మేరకు సభలో ఏర్పాట్లపై చర్చించారు. సభా స్థలి, శిలాఫలకం ఏర్పాటు, ఇతర భద్రతా అంశాలను ప్రస్తావించారు. సభ ఏర్పాట్లు, ట్రాఫిక్ తదితర అంశాలపై చర్చించారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ పటాన్‌చెరు ఎంపీపీ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. అంబులెన్స్, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, డీఎం అండ్‌హెచ్‌వో గాయత్రీదేవి, డీపీవో సురేశ్ మోహన్, డీఎండబ్ల్యూవో అరుణ్‌కుమార్, మెప్మా పీడీ గీత, డీఎస్పీ భీంరెడ్డి, తహసీల్దార్లు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

**ప్రతిఒక్కరూ సైనికుల్లా విధులు నిర్వహించాలి**

గుమ్మడిదల, జూన్ 19: ఈ నెల 22న పటాన్‌చెరులో నిర్మించనున్న సూపర్ స్పెషాలిటీ దవాఖాన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసేందుకు వస్తున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం గుమ్మడిదలలోని చంద్రారెడ్డి గార్డెన్‌లో నిర్వహించిన బీఆర్‌ఎస్ మండల స్థాయి నాయకుల సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. సీఎం కేసీఆర్ రాకతో నియోజకవర్గం గులాబీమయంగా మారాలన్నారు. పటాన్‌చెరులో నిర్మించే ఈ దవాఖానతో నియోజకవర్గంలోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కుమార్‌గౌడ్, ఎంపీపీ సద్ది ప్రవీణా విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ మంజులా వెంకటేశ్‌గౌడ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మండల నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నరేందర్‌రెడ్డి, ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షుడు మహ్మద్‌హుస్సేన్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు ఫయాజ్ షరీఫ్, పలు గ్రామాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్‌కు అవార్డు, ప్రశంసా పత్రం అందజేస్తున్న మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

# హరితహారంలో మెదక్ మున్సిపాలిటీకీ రాష్ట్రస్థాయిలో ఉత్తమ అవార్డు

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 19: హరితహారంలో భాగంగా మెదక్ మున్సిపల్‌లో పచ్చదనం పెంపునకు కృషి చేసినందుకు మెదక్ మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ అవార్డుకు ఎంపికైంది. రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో సోమవారం నిర్వహించిన హరితోత్సవ కార్యక్రమంలో అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, మెదక్ మున్సిపల్ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్‌కు అవార్డుతోపాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు: ఎమ్మెల్సీ శేరి

మెదక్, జూన్19, (నమస్తే తెలంగాణ): గ్రామీణ ప్రాంతాల్లోని ఆలయాలకు వైభవం తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆలయాలలో దూప దీప నైవేద్యం పథకం అమలు చేయడానికి ఉత్తర్వులు జరీ చేసిందని ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. ఆలయాలన్నింటికీ ప్రతి నెల దూప దీప నైవేద్యం పథకం కింద పూజా కార్యక్రమాలకు రూ.6వేలు అందజేస్తారని తెలిపారు. మెదక్ జిల్లాలోని 93 ఆలయాలు, మెదక్ నియోజకవర్గంలోని 49 ఆలయాలకు లబ్ధి చేకూరుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గంలోని 49 ఆలయాలను దూప దీప నైవేద్యం పథకం కింద మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినందుకు సీఎం కేసీఆర్‌కు ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

సంగారెడ్డి, జూన్19: రోజూ యోగాకు సమయం కేటాయిస్తే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని యోగా జిల్లా అధ్యక్షుడు మోహన్‌రెడ్డి సూచించారు. సోమవారం సంగారెడ్డిలోని జిల్లా గ్రంథాలయ సంస్థ ఆడిటోరియంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి, యోగా దినోత్సవ కర పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21న పట్టణంలోని పీఎస్ గార్డెన్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో నవాజ్‌రెడ్డి, సోమలింగం, సతీశ్‌కుమార్ పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SREE VANI HIGH SCHOOL
J.P.Colony, Patancheru : 9246861156, 7396528919
WANTED TEACHERS
VI to X : Telugu, Maths, Physics, Biology, Social
Clerk & PET
Walk-in-interview on 20th June & 22nd June 2023 between 10.00 A.M to 12.30 P.M with original Certificates
Salary: NEGOTIABLE

WANTED
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం 16k to 18k ఏజెంట్ కమీషన్ 3k, Ph: 9640258899, 9640468899.
NT-307988-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.


# నేడు తెలంగాణ విద్యా దినోత్సవం

## - సంగారెడ్డి, మెదక్ కలెక్టర్లు డాక్టర్ శరత్, రాజర్షిషా

మెదక్ మున్సిపాలిటీ, జూన్ 19: రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు విద్యా దినోత్సవాన్ని మెదక్ జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రాజర్షిషా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలను అందంగా అలంకరించి ఉదయం 7. 30 నుంచి 8.45 గంటల వరకు ప్రతి గ్రామంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీగా బయలు దేరి విద్యాపరమైన అంశాలపై నినాదాలిస్తూ పిల్లల తల్లిదండ్రులను కలిసి విద్యాశాఖ మంత్రి రాసిన లేఖను అందజేస్తూ వీధి నాటకాలు ప్రదర్శిస్తారని పేర్కొన్నారు. 9.30 నుంచి 11 గంటల వరకు పాఠశాల స్థాయిలో తల్లిదండ్రులు, ఎస్‌ఎమ్‌సీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రముఖులను ఆహ్వానించి జాతీయ జెండాను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. అనంతరం తొమ్మిదేండ్లలో విద్యాపరంగా జరిగిన అభివృద్ధిని ప్రస్తావిస్తూ రాబోయే రోజుల్లో విద్యాభివృద్ధికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్చిస్తారని పేర్కొన్నారు. మనఊరు– మనబడి కార్యక్రమంలో పూర్తైన 15 పాఠశాలలు, జిల్లాలో ఎంపిక చేసిన 152 పాఠశాలల్లో గ్రంథాలయాలు, 88 ఉన్నత పాఠశాలల్లో ఐఎఫ్‌సీ ప్యానల్స్‌తో డిజిటల్ తరగతులు, 24 పాఠశాలల్లో రాగిజావ కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఆన్‌లైన్ పద్ధతిలో విద్యార్థులకు సాయంత్రం 4 గంటల వరకు హాకథాన్ కొనసాగుతుందని తెలిపారు. అన్ని పాఠశాలల్లో యూనిఫాంలు, పాఠ్య పుస్తకాలు, ఉన్నత పాఠశాలల్లో నోట్ బుక్స్ పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ద్వారకా గార్డెన్‌లో నిర్వహించే కార్యాక్రమంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ట్యాబ్‌లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఉత్తమ ఉపాధ్యాయులు, హెచ్‌ఎంలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, దాతలు, టీఎల్‌ఎమ్ సన్మానించనున్నట్లు పేర్కొన్నారు.

సంగారెడ్డిలో..

సంగారెడ్డి కలెక్టరేట్, జూన్ 19: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా విద్యా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ డాక్టర్ శరత్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో ఉదయం జాతీయ జెండా వందనం, అనంతరం విద్యారంగంలో తెలంగాణ సాధించిన విజయాలు వివరిస్తారని పేర్కొన్నారు. మన ఊరు – మనబడి పాఠశాలలను ప్రారంభిస్తారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాంలు పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు రాగి జావ అందించే కార్యక్రమం లాంఛనంగా ప్రారంభిస్తారని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలోని మొత్తం 1272 పాఠశాలల్లో విద్యా దినోత్సవ సంబరాలు నిర్వహించనున్నట్లు డీఈవో ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు. గ్రామ స్థాయి విద్యాశాఖలో సాధించిన ప్రగతిపై వీధి నాటకాలు ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని 41 పాఠశాలలో మనఊరు – మనబడి 152 పాఠశాలలో లైబ్రరీ కార్నర్, 84 పాఠశాలల్లో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ ప్రారంభోత్సవాలు ఉన్నాయని వివరించారు. మధ్యాహ్నం 1.30 గంటలకు కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉత్తమ ఉపాధ్యాయులు, పదో తరగతి విజేతలకు సన్మాన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657